క్లుప్తంగా

ఎస్బీ సీఐగా శ్రీనివాస్



సిరిసిల్ల క్రైం: సిరిసిల్ల స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్‌గా శ్రీనివాస్ శనివారం విధుల్లో చేరారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అఖిల్ మహాజన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి



మొక్కలు నాటుతున్న అధ్యాపకులు, విద్యార్థినులు

వేములవాడరూరల్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లావణ్య అన్నారు. వేములవాడలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు ఓజోన్ పొర క్షీణత, పరిణామం, పరిరక్షణ అంశాలపై పోస్టర్లు, నమూనాలు ప్రదర్శించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో అధ్యాపకులు నిర్మల, హృదయ, అర్పిత, అనూష, దీప్తి, అయేషా ఫాతిమా, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



ఇల్లంతకుంట: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఇల్లంతకుంట, గాలిపెల్లి, అనంతారం, జంగారెడ్డి పల్లె, తదితర గ్రామాలకు చెందిన 52 మందికి 11,77,500 చెక్కులు అందజేశారు. పొత్తూరు ప్యాక్స్ డైరెక్టర్ చెరకు శ్రీనివాసరెడ్డి నాలుగు నెలల క్రితం ప్రమాదంలో మృతిచెందగా శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ వారు ఇచ్చిన ప్రమాద బీమా చెక్కు మృతుడి భార్యకు అందజేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మండల రాఘవరెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, అంతగిరి వినయ్ కుమార్, రమణారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

గంభీరావుపేట: మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై ఎల్లారెడ్డిపేటలోని మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే బాలుర డిగ్రీ కళాశాలలో కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై సైక్రియాటిస్ట్ ప్రవీణ్‌కుమార్ అవగాహన కల్పించారు. చెడు అలవాట్లకు బానిసై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు.నిపుణులు చిరంజీవి, స్రవంతి పాల్గొన్నారు.

అధికారికంగా జరపాలి

బోయినపల్లి: తెలంగాణ పోరాట యోధుల ఆకాంక్షల కోసం సెప్టెంబర్ 17వ తేదీని ప్రభుత్వం అధికారికంగా విలీన దినోత్సవంగా జరపాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మీసం లక్ష్మణ్ తదితరులు పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని మాన్వాడలో జోగినిపల్లి ఆనందరావు స్మారక స్థూపం వద్ద నాయకులతో కలిసి నివాళి అర్పించారు. భూస్వాములు, పెత్తందారులకు వ్యతిరేకంగా కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణరెడ్డి తదితరులు చేసిన పోరాటంతో నైజాం సర్కారు మెడలు వంచి హైదరాబాద్‌ను భారత్‌లో విలీనం చేయడానికి కారణం అయ్యిందన్నారు. జిల్లా నాయకులు కదారి రాములు, మంద సుదర్శన్, అచ్చ వేణు, భూంరెడ్డి, వెంకటరాజేందర్, బద్దం రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాజేందర్, రమేష్, గాలయ్య, బాలరాజు తదితరులు ఉన్నారు.

సీతారాం ఏచూరికి నివాళి



ఏచూరి చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న విద్యార్థి నాయకులు

సీపీఎం పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు, దేశానికి తీరని లోటని అని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంద అనిల్ అన్నారు. పట్టణంలో ఏచూరి చిత్రపటానికి శనివారం పూలమాలవేసి నివాళి అర్పించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు, తదితరు లున్నారు. బోయినపల్లి మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఏచూరి సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి మండల సీపీఎం కన్వీనర్ గురజాల శ్రీధర్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయా మండలాల్లో ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. సీపీఎం నా యకులు, తదితరులు పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



గంభీరావుపేట: మండలకేంద్రంలో కుంకుమార్చనలు నిర్వహిస్తున్న మహిళలు

కుంకుమపూజలు.. అన్నదానాలు

గణేశ్ నవరాత్రోత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం మండపాల్లో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించగా ఆయా మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గణనాథుడికి నాయకులు, భక్తులు పూజలు నిర్వహించారు.
– సాక్షి నెట్‌వర్క్



సిరిసిల్ల టౌన్: సుభాష్‌నగర్‌లో..



బోయినపల్లిలో..



వేములవాడ అర్బన్ : గొల్లపల్లెలో కుంకుమపూజలు చేస్తున్న మహిళలు

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి



వేములవాడ : సభ్యత్వ నమోదు అందజేస్తున్న ప్రతాప రామకృష్ణ



చందుర్తిలో..

వేములవాడ: పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషిచేయాని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. సభ్యత్వ కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ రేగుల సంతోష్‌బాబు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సంటి మహేశ్‌కు పార్టీ సభ్యత్వం అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, నాయకులు గోపు బాలరాజు, పిన్నింటి హన్మండ్లు, అక్కపెల్లి వివేక్‌రెడ్డి, మామిండ్ల లక్ష్మిరాజం, రంజిత్ రెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ అర్బన్ బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు చింతపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి జింక అనిల్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రం మధు, జిల్లా కార్యదర్శి బుర్ర శేఖర్‌గౌడ్, చంద్రగిరి ప్రశాంత్, మోహన్‌రావు, లక్ష్మన్, సంతోష్‌యాదవ్, రమేష్, తదితరులున్నారు.

చందుర్తి: కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు అందేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి కొక్కు దేవేందర్ యాదవ్ కోరారు. మండలశాఖ అధ్యక్షుడు పొంచెట్టి రాకేశ్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టగా ఆయన హాజరై మాట్లాడారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్, అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీనివాస్, సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి సిర్రం తిరుపతి, సహ ఇన్‌చార్జిలు గంగరాజు, అంబాల శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

బోయినపల్లి: బీజేపీ సభ్యత్వ నమోదులో ప్రతి బూత్‌నుంచి 200 సభ్యత్వాలు నమోదయ్యేలా చూడాలని జగిత్యాల జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు బింగి వేణు పేర్కొన్నారు. మండలకేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రారంభించారు. నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ ఉదారి నర్సింహాచారి, ఎడపల్లి పర్శరామ్, కొనుకటి హరీశ్, బోగోజి గంగాధర్ చారి, రాజూరి కిరణ్, బొటుకు తిరుపతి, బోయిని ప్రసాద్, ప్రదీప్, అనీల్, సాయి, శ్రీనివాస్, కిరణ్ తదితరులున్నారు.

కోనరావుపేట: మండలకేంద్రంలో బీజేపీ నాయకులు సభ్యత్వ నమోదు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డబోయిన గోని, మండల శాఖ అధ్యక్షుడు గొట్టె రామచంద్రం, సభ్యత్వ నమోదు జిల్లా కోకన్వీనర్ మిర్యాల్‌కార్ బాలాజీ, నాయకులు బెంద్రం శ్రీనివాస్‌రెడ్డి, జింక వెంకటి, బొల్లారం తిరుపతి, బైరగోని సురేశ్, పాక మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి స్పందన లభించింది. కన్వీనర్ సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్‌రావు, మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి బుగ్గారెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, నరేశఖ్, స్వామి, కిరణ్, రాజు, దాసురవి తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: రుద్రంగిలో బీజేపీ సభ్యత్వ నమోదు నిర్వహించారు. బీజేపీ నాయకుడు చెన్నమనేని వికాస్ హాజరై సభ్యత్వ నమోదును ప్రారంభించారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలు, మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

వీర్నపల్లి: మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాలల్లో బీజేపీ మండల అధ్యక్షుడు గునుకుల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రారంభించారు. మండల ప్రధాన కార్యదర్శి లకావత్ తిరుపతి, మాజీ అధ్యక్షుడు వినోద్, ఎస్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య రమేశ్, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు మాలోతు ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

సిరిసిల్ల అర్బన్: సిరిసిల్ల మున్సిపాలిటీ విలీన గ్రామాలల్లో వినాయక నిమజ్జనం కోసం ప్రభుత్వం తరఫున ఏర్పాట్లు చేయాలని కోరుతూ బీజేపీ నాయకుడు భూర విష్ణు శనివారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. విలీన గ్రామాలు రగుడు, చంద్రంపేట, చిన్నబోనాల, పెద్దబోనాల, సర్దాపూర్, పెద్దూర్, ముష్టిపెల్లి, రాజీవ్‌నగర్ లలో నిమజ్జన ప్రాంతాలలో హైమాస్ లైట్లు, క్రేన్‌లు, సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు.

● టీపీసీసీ అధ్యక్షుడికి పలువురి శుభాకాంక్షలు

వేములవాడ: టీపీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన మహేశ్‌కుమార్‌గౌడ్‌కు వేములవాడకు చెందిన న్యాయవాది, కాంగ్రెస్‌పార్టీ లీగల్‌సెల్, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కో-కన్వీనర్ నాయిమానాసారి హైదరాబాద్‌లోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆర్టీఐ హ్యూమన్‌రైట్స్ అధ్యక్షుడు పొన్నం అశోక్‌గౌడ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

● బస్సు సర్వీసు నడపాలి

ముస్తాబాద్: మండలకేంద్రం నుంచి చీకోడుకు ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. గతంలో ముస్తాబాద్ మీదుగా గంభీరావుపేట వరకు బస్సు సర్వీసు నడిపారని, రెండేళ్ల క్రితం నుంచి బస్సు నడవడం లేదన్నారు. సిరిసిల్ల నుంచి బస్ సర్వీసును నడిపి, విద్యార్థులు, కూలీలు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశామని రాజ్‌కిరణ్‌రెడ్డి పేర్కొన్నారు.

● నాటుసారా విక్రేతకు జరిమానా

కోనరావుపేట: నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తికి రూ.25 వేల జరిమానా విధించినట్లు ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ మిట్టపెల్లి శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని మరిమడ్ల గ్రామానికి చెందిన సకినాల భూమయ్య నాటుసారా తరలిస్తూ 2023 సెప్టెంబర్ 14 రోజున పట్టుబడగా రూ. లక్ష పూచీకత్తుపై తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. మళ్లీ ఆగస్టు 30న నాటుసారా అమ్ముతూ పట్టుబడ్డాడు. నిందితున్ని కోనరావుపేట మెజిస్ట్రేట్ విజయప్రకాశ్‌రావు ముందు హాజరుపర్చగా రూ. 25 వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ పరిధిలోని కోనరావుపేట, ముస్తాబాద్, గంభీరావుపేట మండలాల్లోని గ్రామాల్లో నాటుసారా తయారు చేసినా, విక్రయాలు జరిపినా సెల్ నెంబర్. 87126 58830కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

● జిల్లా సంక్షేమాధికారి తనిఖీ

వేములవాడ రూరల్: 56 కేంద్రాల పరిధిలో శనివారం గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం వేములవాడ, మారుపాక ,లింగంపల్లి, హనుమాజీపేట బొల్లారం, మంగళపల్లి గ్రామాలను తనిఖీ చేశారు. గ్రామాల్లో రక్తహీనత నిర్ధారణ పరీక్షలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏసీడీపీవో సుచరిత సూపర్‌వైజర్ అంజమ్మ, డి హబ్ కోఆర్డినేటర్ రోజా, సఖి కౌన్సిలర్ సుమలత, అంగన్‌వాడీ టీచర్లు ఆయాలు, ఆశాలు, హెల్త్ సూపర్‌వైజర్లు,. తదితరులు పాల్గొన్నారు.

● ఉపాధ్యాయుల బదిలీలు

ఇల్లంతకుంట: మండలంలోని రహీంఖాన్‌పేట ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. బదిలీ అయిన వారందరికీ శనివారం ఉత్తర్వులు అందినట్లు ప్రిన్సిపాల్ మధుకర్ రెడ్డి తెలిపారు. ప్రిన్సిపాల్ మధుకర్ రెడ్డి తో సహా 15 మంది బదిలీ అయ్యారు. కాగా గతేడాది జూలైలో బదిలీలు జరగగా కోర్టులో కేసు ఉండడంతో ఇప్పటివరకు బదిలీ అయిన వారు రిలీవ్ కాలేదు.

● గుంతలు పూడ్చివేయించిన ఎస్సై

తంగళ్లపల్లి: మండల కేంద్రంలోని సిరిసిల్ల-సిద్దిపేట ప్రధాన రహదారిపై పలుచోట్ల గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారడంతో ఎస్సై సుధాకర్ స్పందించి సిమెంట్ కాంక్రీట్ తెప్పించి గుంతలను పూడ్చివేయించారు. మరమ్మతులు చేసిన చోట బారికేడ్లు ఏర్పాటుచేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు.

● ఆహారంలో బల్లి పడిందని ప్రచారం ?

కోనరావుపేట : మండలంలోని మరిమడ్ల ఏకలవ్య గురుకుల పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల కోసం గోంగూర పచ్చడితో భోజనాన్ని త యారు చేశారు. సుమారు 400 మంది విద్యార్థులు ఈ భోజనాన్ని తిన్నారు. వీరితో పాటు ఉపాధ్యాయులు కూడా టిఫిన్ చేశారు. ఎవరికీ అస్వస్థత కాకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. ప్రిన్సిపాల్ ఆర్ఎస్ యాదవ్‌ను వివరణ కోరగా బల్లిపడిన విషయం అవాస్తవమని తెలిపారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో శనివారం భక్తుల సందడి నెలకొంది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	23	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	01	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	01	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	08	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	12	560
నందీశ్వర సూట్స్	02	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	13	448
పార్వతీపురం స్పెషల్	04	672
పార్వతీపురం సాధారణ	01	336

- వేములవాడ

కేకే మహేందర్‌రెడ్డి పరామర్శ



బాల్‌చందర్‌రెడ్డి పరామర్శిస్తున్న కేకే మహేందర్‌రెడ్డి

గంభీరావుపేట: ఎల్లారెడ్డిపేట మండల సాక్షి దినపత్రిక విలేకరి నిమ్మ బాల్ చందర్‌రెడ్డి తండ్రి నారాయణరెడ్డి శనివారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పరామర్శించారు. నారాయణరెడ్డి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, నాయకులు గోగూరి అంజిరెడ్డి, లద్దునూరి తిరుపతి ఉన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

చందుర్తి: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండవచ్చని ఐసీడీఎస్ సీడీపీవో సౌందర్య అన్నారు, మండలంలోని తిమ్మాపూర్, రామన్నపేట, చందుర్తిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషక మాసోత్సవ వేడుకలు నిర్వహించారు. ఐసీడీఎస్ సైపర్‌వైజర్ శంకరమ్మ, సీహెచ్‌వో శశికళ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రుద్రంగి మండలకేంద్రంలో..



రుద్రంగి: మండలకేంద్రంలోని గ్రామ పంచాయితీ ఆవరణలో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. తొమ్మిది అంగన్‌వాడీ సెంటర్లు, రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గర్భిణులు, బాలింతలకు, పిల్లలకు, కిశోర బాలికలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్ వైజర్ మమత, హెల్త్ విజిటర్ దేవలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ లక్ష్మి ప్రసన్న, హెల్త్ అసిస్టెంట్ గంగాధర్ ఉన్నారు.

ముస్తాబాద్: మండలంలోని గూడెం, పోతుగల్ అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు ఎనిమియా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. సూపర్‌వైజర్ అంజలీ, సీడీపీవో సబిత, టీచర్లు రేణుక, కిరణ్మయి, సిబ్బంది పాల్గొన్నారు.

బోయినపల్లి: దేశాయిపల్లి, బోయినపల్లి-1,2 అంగన్వాడీ కేంద్రాల్లో వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రాజెక్టు అధికారి సౌందర్య మాట్లాడుతూ బాలింతలు, చిన్నారులు, బాలికలకు వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. వైద్యాధికారి రేణుక, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల, హెల్త్ సూపర్‌వైజర్ శశికుమార్, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

కోనరావుపేట: పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్, నాగారం వెంకట్రావుపేట, గొల్లపల్లి(వట్టిమల్ల), కోనరావుపేట, మంగళ్లపల్లి, కమ్మరిపేటతండాలో బాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

యాసతోనే భాషకు సౌందర్యం

సిరిసిల్లకల్చరల్: యాసతోనే భాషకు సౌందర్యం అని పలువురు వక్తలు పేర్కొన్నాకరు. శనివారం రగుడులోని రంగినేని ట్రస్టు వ్యవస్థాపకుడు రంగినేని మోహన్‌రావు సభాధ్యక్షతన జరిగిన ×కరీంనగర్ కథలు× పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు.

యాసతోనే కరీంనగర్ కథలకు విశిష్టత



క్రీస్తు పూర్వమే పైశాచిక భాషలో గుణాఢ్యుడు రచించిన కథలు వెలువడ్డాయి. ప్రజల భాష, యాసలో కథా రచన ప్రారంభమైంది కరీంనగర్‌లోనే. యాసతోనే భాషకు సౌందర్యం ఆపాదించబడుతుంది. యాస కారణంగా కరీంనగర్ కథలకు విశిష్టత చేకూరింది.
– ఆచార్య సి.మృణాళిని, కేంద్ర సాహిత్య సలహా మండలి కార్యదర్శి

పరిశోధన జరగాలి



విశిష్ట నేలగా కీర్తిగాంచిన కరీంనగర్ తన అస్తిత్వాన్ని కాపాడుకునే నేపథ్యంలో సృజనాత్మక సాహిత్యం వెలువడింది. కరీంనగర్ నుంచి వెలువడిన కథా సాహిత్యంపై లోతైన పరిశోధన జరగాల్సిన అవసరం ఉంది. ఔత్సాహిక పరిశోధక విద్యార్థులను ఈ దిశగా ప్రోత్సహిస్తా.
– ప్రొఫెసర్ కాశీం, ఉస్మానియా విశ్వవిద్యాలయం

విశిష్ట కథల సమాహారం



సమాజంలోని వివిధ అంశాలను తాత్విక శోధనతో ఆవిష్కరించిన కథా రచయితలకు ఈ ప్రాంతంలో కొదవ లేదు. కుల, వర్గ పోరాటాల నుంచి భూస్వామ్య ఆధిపత్యాన్ని నిరసించిన సాహిత్యం నుంచి నేటి ఆధునిక కథా రచన వరకు కరీంనగర్ రచయితలు వి శేషమైన ప్రయోగాలు చేశారు.
– అల్లం రాజయ్య, ప్రసిద్ధ కథా రచయిత

స్ఫూర్తినిచ్చేందుకే..



1940 దశకం నుంచి ఇప్పటి వరకు కరీంనగర్ నుంచి వెలువడిని ఉత్తమ కథలను ఎంపిక చేసి ఈ పుస్తకానికి రూపకల్పన చేశాం. ఇదే సమగ్రమైనదని, ఇంతకు మించినదేదీ లేదని కాదు దీని ఉద్దేశం. సుమారు 63 మంది రచయితల కథలకు చోటు కల్పించాం. వైవిధ్య వస్తు నేపథ్యంతో దృష్టికి వచ్చే కథలను మళ్లీ ముద్రించడానికి సిద్ధంగా ఉన్నాం. – జూకంటి జగన్నాథం, సంపాదకవర్గ సభ్యుడు

గల్ఫ్ కార్మికులను అన్నివిధాలా ఆదుకుంటాం



సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఇతర నాయకులు

వేములవాడ: గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన చర్యలపై బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ కన్వీనర్‌గా గల్ఫ్ కార్మికులు ఎక్కువగా ఉండే నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ ప్రతినిధి వినోద్‌ల ఆధ్వర్యంలో గల్ఫ్ బాధితులకు సంబంధించిన 5 అంశాలపై చర్చించారు. ప్రధానంగా గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం సలహా కమిటీని ఏర్పాటు చేయాలనీ, అందులో గల్ఫ్ ప్రభావిత ప్రాంత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు సభ్యులుగా నియమించి ఇందుకు జీవో విడుదల చేయాలని సూచించారు. హైదరాబాద్ ప్రజాభవన్‌లో ప్రతి మంగళ, శుక్రవారం ప్రజావాణిలో గల్ఫ్ కార్మికుల కోసం ప్రవాసి ప్రజావాణి నిర్వహిస్తే బాగుంటుందని సూచించారు. గురుకుల పాఠశాలలు, కళాశాలలో గల్ఫ్ కార్మికుల పిల్లలకు 5 శాతం సీట్లు కేటాయించాలని, ఇందులో గల్ఫ్ బాధిత కుటుంబాలకు ప్రాధాన్యతనివ్వాలని కోరారు. 7 డిసెంబర్ 2023 నుంచి గల్ఫ్ దేశాల్లో మృతిచెందిన (మరణ కారణం ఏదైనా) కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సూచించారు. కాగా ఇప్పటికే తన వేములవాడ నియోజకవర్గానికి చెందిన గల్ఫ్‌లో మృతి చెందిన రెండు కుటుంబాలకు సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ నుంచి వారికి రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చినట్లు విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. గల్ఫ్ కార్మికుల కోసం చర్చించిన ఈ అంశాలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, మాకునూరి సంజయ్‌కుమార్, కెఆర్ నాగరాజు, ఆర్. భూపతి రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేశ్, కార్పొరేషన్ చైర్మన్లు అనిల్ ఈరవత్రి, సుంకేట అన్వేష్‌రెడ్డి, నాయకులు వెలిచాల రాజేందర్‌రావు, పి. వినయ్‌రెడ్డి, శ్రీహరిరావు, వలస నిపుణులు అంబాసిడర్ డా. బీఎం వినోద్‌కుమార్, గల్ఫ్ వలస కార్మిక నాయకులు భీంరెడ్డి, సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, చెన్నమనేని శ్రీనివాసరావు, స్వదేశ్ పరికిపండ్ల, ఎన్నారై విభాగం అధికారి చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

ఆలయ అర్చకులకు పదోన్నతి



పదోన్నతి పొందిన అర్చకులతో ఈవో వినోద్‌రెడ్డి తదితరులు

వేములవాడ: రాజన్న ఆలయంలో అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న బావుసాయిపేట శ్రీనివాస్, చర్లపల్లి భానులకు ముఖ్య అర్చకులుగా పదోన్నతి కలిపిస్తూ ఈవో కొప్పుల వినోద్‌రెడ్డి శనివారం ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో ఏఈవో శ్రావణ్, పర్యవేక్షకులు పూజిత, సీనియర్ అసిస్టెంట్ మంద సామి, పురాణం వంశీ, నరేశ్, ప్రధాన అర్చకులు ఈశ్వరిగారి సురేశ్ తదితరులు ఉన్నారు.



ముస్తాబాద్: ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది మానేరు ప్రాజెక్టు కెనాల్‌లో గుర్రపు డెక్క, గడ్డి, తుంగ ఉంది. దీంతో చివరి ఆయకట్టుకు నీరు రావడం లేదు. ముస్తాబాద్ నుంచి తెర్లుమద్ది వరకు ఉన్న మానేరు కెనాల్‌ను శుభ్రం చేయలేదు. అధికారులు స్పందించి కెనాల్‌ను శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలి

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : రవికుమార్, డీఈఈ, సెల్ నెంబర్ 9963555560

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440243048, 9705346626

● ఉపన్యాస పోటీలు

రుద్రంగి: మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో జాతీయ హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు హిందీలో ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కరస్పాండెంట్ ఎలిగేటి నరేశ్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, గంగనర్సయ్య, పాల్గొన్నారు.